


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**గురువారం అక్టోబర్ 17 2024**
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం -
శరదృతువుఆశ్వయుజ మాసం - శుక్ల పక్షం
తిథి: పౌర్ణమి వారం: గురువారం (బృహస్పతి వాసరే)
నక్షత్రం: రేవతి దుర్ముహూర్తము:ఉ10 .05 - 10.51
అమృతకాలం:మ2.14 - 3.38
రాహుకాలం:మ01.28 - 2.55
యమగండ/కేతుకాలం:ఉ6.13- 7.40
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 42 వైఎస్ఆర్/కడప గురువారం 17 అక్టోబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 42 YSR/KADAPA Thursday, 17 October 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

## అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు

అమరావతి: అక్టోబర్ 16 (తరణం బ్యూరో) భారీ వర్షాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆకస్మిక వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు సహా పలు జిల్లాల్లో వర్షాలపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.వర్ష ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితులను నివేదించాలని సూచించారు. విజయనగరం జిల్లా గుర్లలో అతిసారంతో ఐదుగురి మృతిపై సీఎం విచారం వ్యక్తం చేశారు. మంగళవారం ఒక్కరోజే నలుగురు మృతి చెందారన్న సమాచారంపై ఆరా తీశారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో బాధితుల పరిస్థితి, చికిత్స వివరాలు తెలుసుకున్నారు. అన్నమయ్య జిల్లాలో ఆలయ ధ్వంసం ఘటనను ఖండించారు. కదిరినాథునికోట అభయాంజనేయస్వామి ఆలయంపై దాడిపై విచారణకు ఆదేశించారు. సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.11 గంటలకు ఏపీ క్యాబినెట్ భేటీఏపీ సచివాలయంలో ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం ప్రారంభం కానుంది. ప్రభుత్వ శాఖలు ఇచ్చిన కీలకమైన ప్రతిపాదనలపై రాష్ట్ర మంత్రి వర్గం చర్చించనుంది. అందుకు సంబంధించిన అంశాలివీ..వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై చర్చచెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి నిర్ణయం తీసుకోనున్న రాష్ట్ర మంత్రివర్గం13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనపై చర్చించనున్న క్యాబినెట్ఆలయాలకు పాలకమండళ్ల నియామకంలో చట్ట సవరణకు ప్రతిపాదనపాలకమండలిని 15 మంది నుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనపై చర్చపాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై చర్చఆలయాల్లో ఛైర్మన్



సహా 17 మంది పాలకమండలి సభ్యుల నియామకందీపావళి నుంచి ప్రభుత్వం ఏడాదికి ఇచ్చే 3 ఉచిత సిలిండర్ల పథకంపై చర్చరాష్ట్ర క్యాబినెట్లో చర్చకు రానున్న ప్రభుత్వ నూతన పాలసీలురాష్ట్ర నూతన పారిశ్రామిక విధానంపై చర్చించనున్న మంత్రివర్గంఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేలా నూతన పారిశ్రామిక విధానంముందుగా పెట్టుబడులు పెట్టిన వారికి అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రతిపాదనలుఎక్కువ ఉద్యోగాలిచ్చే కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రతిపాదనలు

# జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం



శ్రీనగర్: అక్టోబర్ 16 (తరణం బ్యూరో) జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు.సురిందర్ కుమార్ చౌదరీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్(లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హెూదా రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది. 2014 తర్వాత తొలిసారి జరిగిన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ కూటమి విజయం సాధించాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ వచ్చింది. ఈ క్రమంలోనే ఎన్‌సీ శాసనసభాపక్ష నేతగా ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు పిలవాలంటూ ఎన్‌సీతోపాటు కాంగ్రెస్ నుంచి ఎల్‌జీకి విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో ఈ రోజు కొత్త ప్రభుత్వ ఏర్పాటు, సీఎం ప్రమాణస్వీకారానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఆహ్వానించడంతో ఈ కార్యక్రమం జరిగింది.

# హరియాణా సీఎంగా నాయబ్‌సింగ్ సైనీ ఎన్నిక. ప్రమాణస్వీకారం



చండీగఢ్: అక్టోబర్ 16. (తరణం బ్యూరో)హరియాణాలో భాజపా హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. సీఎం ఎంపికపై ఆ పార్టీ చర్చలు జరిపింది. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన నాయబ్ సింగ్ సైనీవైపే మొగ్గు చూపింది.సైనీని రెండోసారి సీఎంగా కొనసాగించడానికి అధిష్ఠానం సుముఖత వ్యక్తంచేసింది. బుధవారం జరిగిన భాజపా శాసనసభా పక్ష భేటీలో ఈమేరకు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, సీనియర్ నేత అనిల్ విజ్ ఆయన పేరును ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. హరియాణా ముఖ్యమంత్రిగా ఆయన గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు.ఈ కార్యక్రమానికి పార్టీ పరిశీలకులుగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హాజరయ్యారు. కొత్త సీఎంగా ఎన్నికైన నాయబ్ సింగ్ సైనీకి వీరు శుభాకాంక్షలు చెప్పారు. రేపు జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు పలువురు భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.మనోహర్‌లాల్ ఖట్టర్ స్థానంలో హరియాణా ముఖ్యమంత్రిగా సైనీ ఈ ఏడాది మార్చిలో బాధ్యతలు స్వీకరించారు. పార్టీని మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. ఈ నెల 8న ఎన్నికల ఫలితాలు వెల్లడి కాగా.. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ కమలం పార్టీ మరోసారి ఘన విజయం సాధించింది. మొత్తం 90 స్థానాలున్న అసెంబ్లీలో ఆ పార్టీ 48 సీట్లు గెలుచుకోగా.. కాంగ్రెస్ 37 సీట్లకే పరిమితమైంది.

# చెన్నైలో 300 ప్రాంతాలు జలమయం

## నగరవ్యాప్తంగా రెండ్రోజులుగా కుండపోత వర్షాలు

## చెన్నైలోని ఓ వీధిలో వరద నీటిలో స్థానికుల అవస్థలు



చెన్నై: అక్టోబర్ 16. (తరణం బ్యూరో)చెన్నై నగరం, పరిసర ప్రాంతాల్లో రెండ్రోజులుగా భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి.మంగళవారం అతిభారీ వర్షాలు పడతాయని తొలుత ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు. పరిస్థితులు తీవ్రమై వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. చెన్నైవ్యాప్తంగా పలుచోట్ల 10 సెం.మీ. పైన వర్షపాతం నమోదైంది. రెండ్రోజుల వర్షాలతో నగరం అతలాకుతలమైంది. 300 ప్రాంతాలు నీట మునిగాయి. పలు సబ్‌వేల్లో 3 అడుగుల మేర నీరు చేరింది. మంగళవారం చెన్నైతో పాటు సమీప తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లోనూ అత్యంత భారీవర్షాలు కురిశాయి. ఈ జిల్లాల్లో బుధవారం కూడా రెడ్ అలర్ట్ కొనసాగనుంది.కార్లను ఇళ్ల ముందు ఉంచితే, వరదల్లో కొట్టుకుపోవచ్చన్న ఆందోళనతో చెన్నైవాసులు ఇలా ఫ్లైఓవర్లపై నిలిపారు. చెన్నై-వేళచ్చేరి ఫ్లైఓవర్‌పై కార్ల వరుసలు

# ఆత్మ పరిశీలన చేసుకోండి

## పాక్ గడ్డపై షెహబాజ్ ప్రభుత్వానికి జైశంకర్ చురకలు

ఇస్లామాబాద్: అక్టోబర్ 16. (తరణం బ్యూరో)పాకిస్థాన్‌లో జరుగుతోన్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సు )లో మాట్లాడిన భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి ప్రస్తావించి విమర్శలు చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు ఎందుకు దెబ్బతిన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. నమ్మకం, సహకారం, స్నేహం లోపిస్తే పొరుగువారు దూరమవుతారని వ్యాఖ్యానించారు."సరిహద్దుల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటువాద కార్యకలాపాలు ఉంటే.. ఆ రెండు దేశాల మధ్య వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు అవకాశం ఉండదు" అని మంత్రి వ్యాఖ్యానించారు. ఎక్కడా కూడా పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ సమావేశం అనంతరం మంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. "ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మన దేశం ప్రకటనను వినిపించాను. కల్లోల ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లకు తగినవిధంగా ఎస్‌సీఓ స్పందించాలి" అంటూ పలు అంశాలను ప్రస్తావించారు. 2019లో పుల్వామాలో సీఆర్పీఎఫ్ జవాన్ల కాన్వాయ్‌పై ఉగ్రదాడి జరిగింది. నాడు ఆ ఘటనలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోగా.. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రతీకారంగా భారత వాయుసేన ఫిబ్రవరి 26న వైమానిక దాడులు చేపట్టింది. పాక్ భూభాగంలోని బాలాకోట్‌లోని జైషే మహ్మద్ ఉగ్ర స్థావరాలపై తెల్లవారుజామున బాంబుల వర్షం కురిపించింది. ఉగ్రవాదాన్ని తాము ఎన్నటికీ సహించబోమని ఈ ఘటనతో భారత్.. పాక్ సహా ప్రపంచదేశాలకు గట్టి సందేశమిచ్చింది. ఇక అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దిలాఉంటే..



ఎస్‌సీవో సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఇచ్చారు. ఈసందర్భంగా జైశంకర్, షెహబాజ్‌లు కరచాలనం చేసుకొని కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఎస్సీవో సదస్సులో భారత బృందానికి జైశంకర్ నేతృత్వం వహిస్తారు. తొమ్మిదేళ్ల తర్వాత భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. 2015 డిసెంబరులో అప్పటి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్థాన్‌లో పర్యటించారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన దేవిశ్రీప్రసాద్



హైదరాబాద్: అక్టోబర్ 16 (తరణం బ్యూరో)తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆయనతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.ఈ నెల 19న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న మ్యూజిక్ కాన్సర్ట్‌కు రేవంత్, భట్టివిక్రమార్కను దేవిశ్రీ ప్రసాద్ ఆహ్వానం పలికారు. ఆయనతో పాటు నిర్మాత బండ్ల గణేశ్ ఉన్నారు.

# తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్**




మదనపల్లి అక్టోబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి డివిజన్ లో భారీ తుఫాన్లు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంటి నుండి బయటికి రావొద్దని సూచించారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని వెల్లడించారు. అత్యవసర పరిస్థితులను సమీక్షించేందుకు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో మూడు కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆపద వస్తే మదనపల్లె కంట్రోల్ నెంబర్ కు కాల్ చేయవచ్చు నన్నారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేశామని స్పష్టం చేశారు. రాబోయే రెండు రోజుల్లో బలమైన ఈదురు గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయం చేశా మన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శాఖను కూడా అప్రమత్తం చేశామని,గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లల కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు అప్రమత్తం చేశామన్నారు.ఏ విధమైన విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

# అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

**-ఉల్లాస్ కార్యక్రమాన్ని పక్కాగా అమలుచేయాలి**

**-నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ ఆనంద్**



నెల్లూరు అక్టోబర్16(తరణం బ్యూరో )అక్షరాస్యతతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి అధికారులతో కలెక్టరేట్లోని తన చాంబర్లో కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉల్లాస్ కార్యక్రమం అమలుకు జిల్లాకు 19,178 మంది నిరక్షరాస్యులను అభ్యాసకులకు తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 15 సంవత్సరములు పైబడి ఉన్న నిరక్షరాస్యులు అలాగే గతంలో మధ్యలో బడి మానేసినటువంటి వారు ఈ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకోవచ్చన్నారు ఈ కార్యక్రమం ముఖ్యంగా స్వయం సహాయక బృందంలో ఉన్న చదువురాని మహిళలు, ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఆయాలు, వంట చేసేవారు, హెల్పర్లు అలాగే ప్రభుత్వ పాఠశాలలో రాత్రి వాచ్మెన్ గా పనిచేస్తూ చదువురాని వారి కోసం, అంగన్వాడీ కేంద్రాలలో పని చేసే నిరక్షరాస్యులైన ఆయాల కోసం రూపొందించబడిరదని చెప్పారు. ఇది చాలా మంచి కార్యక్రమం అని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంస్థలలో పనిచేసే చదువురాని వారు మొట్టమొదట చదువు నేర్చుకోవాలని తెలియజేశారు . ఈ కార్యక్రమం ఆరు నెలల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ఫంక్షనల్ లిటరసీ, ఫైనాన్స్ లిటరసీ డిజిటల్ లిటరసీ మీద ఎక్కువ కేంద్రీకృతం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సర్వే, మ్యాచింగ్ బ్యాచింగ్ ఈ నెల 24వ తేదీకి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అక్షరాస్యత కేంద్రాల నిర్వహణ కోసం అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా పిడి ఐసీడీఎస్ ను ఆదేశించారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే చదువురాని ఆయాలను, వంట చేసే వారిని, రాత్రి వాచ్మెన్లను గుర్తించి వారికి ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ నాగరాజ కుమారి, పిడి ఐసిడిఎస్ హేనాసుజన్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల అభివృద్ధికి పూర్తి సహకారం

**- సమస్యలను పరిష్కరిస్తాం**

**- ఎమ్మెల్యే షాజహాన్ భాషా**

మదనపల్లి అక్టోబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :క్రైస్తవుల అభివృద్ధికి పూర్తి సహకారం అందించడం తో పాటు సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే షాజహాన్ భాషా పేర్కొన్నారు. బుధవారం గ్లోరీ పాస్టర్ అసోసియేషన్ మదనపల్లి అధ్యక్షులు బోనాస్ జాన్ బాబు ఆధ్వర్యంలో చర్చి పాస్టర్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ను మర్యాదపూర్వకంగా కలుసు కొన్నారు. అలాగే వరద బాధితుల సహాయం కోసం సియం సహాయ నిదికి 10 వేల 116 రూపాయలు డిడి ని అందజేశారు. అలాగే త్వరలో జరిగే క్రైస్తవ పాస్టర్ల అసోసియేషన్ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ని ఆహ్వానించామని గ్లోరీ పాస్టర్ అసోసియేషన్ మదనపల్లి అధ్యక్షులు బోనాస్ జాన్ బాబు తెలిపారు. అదే విధంగా పాస్టర్లు, క్రైస్తవుల తో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే ని ముఖ్య అతిధిగా ఆహ్వానిస్తుట్లు పేర్కొన్నారు. క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో గ్లోరీ పాస్టర్ అసోసియేషన్ మదనపల్లి అధ్యక్షులు బోనాస్ జాన్ బాబు, పాస్టర్ జీవరత్నం, సెక్రటరీ పాస్టర్ సంసోన్, పాస్టర్ డానియేల్ నాయక్, ట్రెజరర్ సమూయేలు, నిమ్మనపల్లి సుధాకర్, అహరును పాస్టర్ దేవమణి సామ్యూల్, మరియు కమిటీ సభ్యులు మరియు ఎస్బిఐ కాలనీ 29వ వార్డు టిడిపి ఇన్చార్జ్ శ్రీరాములు పాల్గొన్నారు.

# వర్షాలకు నష్టపోయిన కార్మికులను ఆదుకోవాలి

**- హ్యాండ్ లూమ్స్ కమీషనర్ రేఖా రాణి కి వినతిపత్రం**





కడప అక్టోబర్ 16 (తరణం బ్యూరో) భారీ వర్షాలు కురుస్తున్నా గుంత మగ్గలాకు పని లేఖ నష్టపొయిన చేనేత కార్మికులను నేతన్నలను కుటుంబాలకు అర్థిక సహాయం చేసి అదుకొవాలి అని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు , చేనేత జౌళీ శాఖ అధికారులు నష్టపోయిన చేనేత కార్మికులను నేతన్నలను కుటుంబాలకు అర్థిక సహాయం చేయాలని కోరారు.మన రాష్ట్రం లో గత 10 రోజులనుంచి భారీ తూఫాన్ వలన భారీ వర్షాలు కురుస్తున్నాయి కావున చేనేత కార్మికులు చేనేత రంగానికి సంబంచిన నేతన్నలకు పని లేక నష్టం జరిగినా నేతన్నలకు నిత్యవసర మైన సరుకులు అర్థిక సహాయం 20,000/-రూపాయిలు ఇచ్చి అదుకొవలని కోరారు.భారీ వర్షాలు కురుస్తున్నాయి, గుంత మగ్గలకు పనిలేక ఎమి చేయాలో నేతన్నలు కుటుంబాలు తమ పిల్లలు ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని దిక్కు తోచని పరిస్తితి లో ఉన్నారు, ఒక వైపున అద్దె ఇంటి లో ఉన్నటువంటి నేతన్నలు మరోవైపున చదువుతున్నా పిల్లలు స్కూల్స్ లేక పక్కదారి లో చేదిరిపోకుండా స్కూల్స్ ఉపాద్యాయులు(టీచర్లు)మైత్రీ పిల్లలకు మంచి చదువు చెప్పి జాగ్రత్తలు తిసుకొని చేనేత కార్మికులు ఎటువంటి ప్రాణ హాని జరగకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు .

# దూసుకొస్తున్న తుఫాన్

**నెల్లూరు నగరంలో భారీ వర్షాల ప్రభావంపై పలు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆనంద్ ఎస్పి కృష్ణ కాంత్**





నెల్లూరు అక్టోబర్ 16(తరణం బ్యూరో )జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సమస్యలు వస్తే వెంటనే కంట్రోల్ రూమ్ లకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. పెన్నా బ్రిడ్జికి పడిన గండిని ఎస్పీ కృష్ణ కాంత్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. నది ఒడ్డున నివసిస్తున్న ప్రజలతో మాట్లాడారు. భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలన్నారు. సురక్ష ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు ఎవరైనా చెప్పారా అని అడగడంతో తెలియజేశారని వారు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరో 72 గంటల పాటు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని ఆయన సూచించారు. జిల్లాలో కోస్తా తీర ప్రాంతాలకు సంబంధించిన మండలాలకు చెందిన 42 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని, సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులను తిరిగి తమ గ్రామాలకు రప్పించామని, సముద్రంలో మత్స్యకారులు ఎవరూ లేరని చెప్పారు. మీడియా వారు కూడా తమకు తెలిసిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ.. జిల్లాలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని, జిల్లా ప్రజలందరూ కూడా భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున వాగులు, వంకల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. సోమశిల జలాశయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. భారీ వర్షాలను ఎదుర్కోవడానికి రెవెన్యూ సహకారంతో పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం నెల్లూరు చెరువు అలుగును కలెక్టర్, ఎస్.పి పరిశీలించారు. స్థానిక నాయకులు, గ్రామ కార్యదర్శి అలుగు వివరాలను కలెక్టర్ కు వివరించారు.

# గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

**గొట్టివాడ లో ఘనంగా పల్లె పండుగ**

**..పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్**



(అనకాపల్లి.అక్టోబర్16,తరణం ప్రతినిధి)పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం గొట్టివాడ గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ సబ్బవరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలు అనంతరం పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్,విశాఖ జిల్లా అర్బన్ అధ్యక్షులు బాబ్జి తో కలిసి బి ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన పల్లె పండుగ సమావేశంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం.పీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెప్పట్టబోతున్న 'పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు' లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమలు శ్రీకారం చుట్టడం కూటమి విజయం అని వచ్చే ఐదు యేళ్ల రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రామాణికం అని కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు.గత ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం మంజూరు చేసిన రూ.3వేల కోట్లతో ప్రభుత్వ భవనాలు కార్యాలయాలకు జగన్ వైసీపీ రంగులు వేశారు అని అటువంటి వ్యక్తి పవన్ కళ్యాణ్ లాంటి ఉన్నతమైన వ్యక్తిని విమర్శించడం నిజంగా సిగ్గుచేటు అని పేర్కొన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రము అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి అనే ఆలోచనతో కూటమి కలయిక సాధ్యం అయ్యింది అని అదేవిధంగా ప్రమాణ స్వీకారం నుండి నేటి వరకు పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ వ్యవస్థ లో రికార్డులు సృష్టించారు అని ప్రశంశలు కురిపించారు.ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా పెందుర్తి నియోజకవర్గం లో అన్నీ అభివృద్ధి కార్యక్రమలు పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అదేవిధంగా ఎంపీ నిధులు ద్వారా మరియు జలశక్తీ పథకం కింద అన్నీ గ్రామాల్లో పాఠశాలలో మంచి నీటి ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామని,బస్ షెల్టర్ నిర్మాణం కుడా పూర్తి చేస్తాము అని తెలిపారు.దేశవ్యాప్తంగా లక్ష కోట్లతో రైల్వే ప్రాజెక్ట్ పనులు జరుగుతున్నట్లు అదేవిధంగా మూడు లైన్లుగా ఉన్న విశాఖ చెన్నై రైల్వే ట్రాక్సు నాలుగు లైన్లుగా మార్పు చేస్తున్నట్లు మరియు అన్ని రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నట్లు తెలిపారు.త్వరలోనే విశాఖ రైల్వే జోను భూమి పూజ చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమం లో కూటమి నాయకులు ప్రభుత్వ అధికారులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**- మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి**



బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 16(తరణం విలేఖరి) : తెదేపా ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఎంపీడీవో వెంగమునిరెడ్డి తో కలిసి పలుగురాళ్ల పల్లె పంచాయతీలోని పలుగురాళ్ల పల్లె, బొగ్గులవారి పల్లె, యర్రంపల్లె, కొత్తపల్లె భాకరాపేట గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త జయన్న, తెదేపా నాయకులు లగసాని వీరయ్య, గంగరాజు, రాజేశ్వర్ రెడ్డి, కొండా రమణారెడ్డి, చెప్పలి వెంకటేశ్వర్లు, శంకరయ్య, ప్రసాద్, ఉపాధి ఏపీవో హరి, ఎంపీటీసీ భర్త పుల్లయ్య, దాస్, పలుగురాళ్లపల్లె గ్రామ ప్రజలు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా ప్రజలు అప్రవంతంగా ఉండాలి

**వర్షాలలో వైసిపి నాయకులు ప్రజలకు అండగా ఉండాలి**

**అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షులు ఆకేపాటి**



అన్నమయ్య అక్టోబర్ 16 (తరణం బ్యూరో)బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి. అమరనాథ్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నదులు వాగులు వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున ప్రజలు దాటరాదనీ ముఖ్యంగా పిల్లలను వెళ్లనివ్వకుండా ఉండాలని కోరారు. పాడుబడిన ఇండ్ల వద్ద మరియు విద్యుత్ స్తంబాల వద్ద ఉండరాదని,అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావద్దని సూచించారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే అధికారులకు , ఆయా ప్రాంతాల లోని కంట్రోల్ రూమ్లకు తెలియజేయాలన్నారు. ఆయా ప్రాంతాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఏదైనా ఇబ్బంది వచ్చినా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు.

# నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

- ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి,



– కడప అక్టోబర్ 16 – (తరణం ప్రతినిధి)– నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక మంగళవారం రాత్రి 25వ డివిజన్ లోని భారత్ మెడికల్ స్టోర్ ఎదురుగా మస్తాన్ వీధి నందు షేక్ రిజ్వాన్ హుస్సేన్ మరియు వారి సతీమణి షేక్ నాజీయ తోపాటు 100 మంది కార్యకర్తలు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి వారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరి, పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది.

# చెరువుల పటిష్టతపై క్షేత్రస్థాయి పరిశీలన

- ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లి అక్టోబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తుఫాన్లు కారణంగా భారీ వర్షాలకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ హెచ్చరిక ల నేపథ్యంలో మదనపల్లి నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా చెరువను పరిశీలించారు. బుధవారం మండలం లోని చీకిల బైలు పంచాయతీలో గల వెంకటమ్మ చెరువు, కదిరమ్మ చెరువు, మేడిపల్లి చెరువు కట్టలను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తాయిని వాతావరణం శాఖ హెచ్చరిక ల ను దృష్టిలో ఉంచుకొని చెరువు కట్టలు తెగిపోకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలు పై అధికారులతోఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి రంగప్ప, మండల తాహసిల్దార్ ఖాజాబీ, ఆర్.ఐ రెడ్డప్ప, ఇరిగేషన్ ఏఈ రాయల్ బాబు రాజేంద్ర ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏయూ లో పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశాలకు నోటిఫికేషన్




(విశాఖపట్నం.అక్టోబర్16,తరణం ప్రతినిధి)పీజీ డిప్లొమా ఇన్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్లో ప్రవేశాలకు ఏయూ నోటిఫికేషన్ విడుదల చేసింది.ఆసక్తి కలిగిన వారు ఈనెల 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఏడాదికి ఫీజుగా రూ.30 వేల చెల్లించాల్సి ఉంటుంది. పూర్తి వివరాలు ఏయూ వెబ్సైట్ నుంచి పొందవచ్చు.ఎం ఏ, ఎం ఎస్ సి సైకాలజీ,ఎం బి బి ఎస్,బి ఏ,బి ఎస్ సి సైకాలజీ, ఎం ఎస్ సి సోషల్ వర్క్,బి ఎస్ సినర్సింగ్ కోర్సులు చేసిన వాళ్లు దీనికి అర్హులని ఒక ప్రకటనలో తెలిపారు.

# కడప నూతన డిఎస్పి కి స్వాగతం పలికిన టిఎన్ఎస్ఎఫ్



కడప, చిన్న చౌక్, అక్టోబరు-16-(తరణం విలేఖరి)-కడప నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎ.వెంకటేశ్వర్లును మంగళవారం నగరంలోని స్థానిక డి.ఎస్.పి కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేఇచ్చి స్వాగతం పలికారు....నగరంలోని మహిళా కళాశాలలవద్ద రాకపోకల సమయాలలో పోలీసుల పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్షయ్ కుమార్ రెడ్డి, నవీన్, ఫరీద్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రచార కార్యదర్శి ని పరామర్శించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



లక్కి రెడ్డిపల్లి, అక్టోబర్ 16 తరణం విలేఖరిటిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్ సోమవారం రాత్రి ఇంటిలోనే ప్రమాదవశాత్తు కిందపడి చేయికి విరుపు రావడంతో మంగళవారం హాస్పిటల్ కి వెళ్లి కట్టు కట్టించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు అని రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్ ద్వారా తెలుసుకుని రాయచోటి నుంచి వర్షం పడుతున్న లెక్కచేయకుండా విశ్వనాథ్ ఇంటికి వచ్చి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నాడు, ఎలా జరిగింది, ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇచ్చాడు ఈ కార్యక్రమంలో యనమల మదన్మోహన్, జై చంద్రారెడ్డి, రఫీ, నాజర్, రామాంజనేయులు, బిజెపి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు టిడిపి యువ నేస్తం సికేపల్లి నాయకులు కార్యకర్తలు పరామర్శించారు

# చేతి పంపులు రిపేరు చేయించండి

తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య



లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 16 తరణం విలేఖరిగ్రామపంచాయతీ లోని చేతి బోర్లు పరిష్కరించడానికి లక్కిరెడ్డిపల్లె మండల తెలుగు యువ నాయకుడు పకీరయ్య పంచాయతీ రాజ్ ఏ ఈ సుబ్రహ్మణ్యం ఆర్ ఎస్ కిషోర్ ను కలిసి ప్రజలు నీటి సమస్యలు వీధిలో ఉన్నటువంటి చేతి పంపులు బోర్లు రిపేర్ చేయాలని వాటిని పరిష్కరించాలని ఇనప పత్రం అందజేయడం జరిగినది లక్కిరెడ్డిపల్లె పంచాయతీలో పలు వీధుల్లో చేతి పంపులు నిరుపయోగంగా ఉన్నాయి దర్గా ,మనీషా స్కూల్ ఎక్సైజ్ పోలీస్ ,టీచర్స్ కాలనీ ,అంబేద్కర్ భవనం నందున చేతిపంపులు పనిచేయడం లేదని త్వరగా రిపేర్ చేయవలసిందిగా అధికారులకు తెలియజేయడమైనది

# నేడు నీతి అయోగ్ సీఈవో విశాఖ రాక



(విశాఖపట్నం.అక్టోబర్16,తరణం ప్రతినిధి)ఈనెల 17వ తేదీన నీతి అయోగ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బీవీఆర్ సుబ్రహ్మణ్యం విశాఖ వస్తున్నారు.ఆయన ఢిల్లీ నుంచి రాత్రి 10.15 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు.అక్కడ నుంచి రోడ్డు మార్గాన నగరానికి వెళ్లి బస చేస్తారు.18వ తేదీన సీఈవో పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. అదే రోజు రాత్రి 11.10 గంటలకు తిరిగి ఢిల్లీ వెళతారు.

# కబ్జాదారుల నుండి జర్నలిస్టులకు రక్షణ కల్పించండి

**కలెక్టర్ కు"విశాఖ టుడే" పత్రిక అధినేత మహేష్ బాబు,జర్నలిస్టులు వినతి**

**సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్ విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటానని హామీ**



(విశాఖపట్నం.అక్టోబర్16,తరణం ప్రతినిధి)జర్నలిస్టులపై తరచూ కబ్జాదారులు చేస్తున్న దాడులను అరికట్టాలని వారి నుంచి తగు రక్షణ కల్పించాలని కోరుతూ"విశాఖ టుడే"దినపత్రిక అధినేత మహేష్ బాబు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా గాజువాకలో జరుగుతున్న భూకబ్జాలపై వార్తలు ప్రచురిస్తే కొంతమంది అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ వార్తలు రాసిన విలేకరుల పైన యాజమాన్యాల పైన తప్పుడు కేసులు బనాయిస్తున్నారని దీన్ని అరికట్టాలని కలెక్టర్ కోరారు.అధికారులు తాము ప్రచురించే వార్తల్లోని వాస్తవాలను పక్కనపెట్టి కబ్జాదారులకు సహకరిస్తున్నారని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని దీనిని వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టులను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నారని తెలిపారు.వాస్తవాలను పరిగణలోకి తీసుకొని తగు విచారణ చేయాలని అంతేకాకుండా పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కలెక్టర్ ను కోరారు. వార్తలు రాస్తున్న విలేకరులపై తప్పుడు కేసులు బనాయిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.దీనికైనా సానుకూలంగా స్పందిస్తూ తక్షణ విచారణ చేయిస్తానని పత్రిక విలేకరులకు ప్రభుత్వ పరంగా తగు రక్షణ కల్పిస్తామని కబ్జాదారులకు వంతపడుతున్నారు అధికారుల పై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మహేష్ బాబు తో పాటు నగరంలోని వివిధ పత్రికల్లో పనిచేస్తున్న పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్లో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద



(అనకాపల్లి.అక్టోబర్16,తరణం ప్రతినిధి)గుంటూరు జిల్లా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు.వాటిని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# డాక్టర్ సి. యువరాజ్ కు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు

మదనపల్లి అక్టోబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ కు రాష్ట్ర స్థాయి ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ ఎస్ టి ఈ – 2024) కు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు ను ప్రకటించారు. ఐ ఎస్ టి ఈ మేనేజ్మెంట్ కమిటీ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ – 2023 గా శ్రీ జి. కృష్ణ కుమార్ స్మారక రాష్ట్ర అవార్డుకు డాక్టర్ సి. యువరాజ్ ను ప్రకటించింది. ఈ అవార్డు ను 2024 అక్టోబర్ 25 న కర్నూల్ లోని జి పుల్లా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో జరిగే అవార్డు ల ప్రదానోత్సవంలో ఈ అవార్డు ను అందు కొనున్నారు. ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రతి ఏటా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు మరియు విద్యార్థులకు రాష్ట్ర



స్థాయి లో ఉత్తమ అవార్డులు ప్రకటిస్తారని, ఈ సంవత్సరానికి గాను బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు డాక్టర్ సి. యువరాజ్ కు దక్కడం పట్ల కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ యన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపకులు మరియు విద్యార్థులు తెలియ జేశారు.

# వర్షం తో ఆహారం కోసం ఇబ్బందా

హెల్పింగ్ మైండ్స్ బృందం అందిస్తుంది




మదనపల్లి అక్టోబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లాలో భారీ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మదనపల్లి చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉన్న వారికి సహాయక చర్యలను అందించడం తో పాటు ఆహారం కోసం ఎవరైన ఇబ్బంది పడుతుంటే హెల్పింగ్ మైండ్స్ బృందం సేవలు అందిస్తుందని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఫయాజ్, కిరణ్, ఖాజా పాల్గొన్నారు.

# భారీ వర్షాల లో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా వ్యాప్తంగా 16న విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ సూచన
ప్రయాణాలను వాయిదా వేసుకోవాలి
-వాగులు, వంకలు, నదులు, లోతట్టు ప్రాంతాలలోకి ప్రజలు వెళ్ళరాదు
-పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలి
-ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



అన్నమయ్య అక్టోబర్ 16 (తరణం బ్యూరో)బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణ ప్రభావంతో ఈనెల 16న జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ సూచన చేసింది. ఈ మేరకు జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని సమావేశాలలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అల్పపీడన ద్రోణి ప్రభావంతో అధికంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లాలలో తగిన ప్రణాళికలతో ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించి ఉన్నారు. ఈనెల 14న జిల్లాలో 28మిమి వర్షపాతం నమోదు అయ్యింది. నేడు (15న) కొంచెం తక్కువగానే నమోదు కావడం జరిగింది. అయితే 16న అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో తగిన ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. తాసిల్దార్లు ఎంపీడీవోలు మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు వారి వారి పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మన పక్క జిల్లాలైన చిత్తూరు, తిరుపతి, నెల్లూరులలో కూడా బాగా వర్షాలు వస్తే ఆ ప్రభావం మన జిల్లాపై ఉంటుంది. తద్వారా అకస్మాత్తుగా వరదలు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచన చేయడం జరిగిందన్నారు. మండల డివిజన్ జిల్లా స్థాయిలో ఇప్పటికే కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశాం. వ్యవసాయ ఉద్యాన పాడి రైతులు అనుబంధ శాఖల అధికారుల సూచనలు, ముందస్తు హెచ్చరికలను పాటిస్తూ ఎక్కడ ప్రాణ ఆస్తి నష్టాలు లేకుండా జిల్లా యంత్రాంగంతో సహకరించాలి. వర్షాలు తగ్గేవరకు మేత కోసం పశువులను నదులు చెరువులు గట్లకు తీసుకెళ్లకుండా ఇంటి వద్దనే ఉంచుకోవాలి. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు కల్వర్టులు, బిడ్జిలు, రహదారులు ముందుగానే పరిశీలించి ఎక్కడైనా తెగిపోయే అవకాశం ఉంటే అక్కడ తగు చర్యలు తీసుకోవాలి. నీటి ప్రవాహం ఉన్నప్పుడు వాగులు వంకలు రోడ్లు, బ్రిడ్జిలు ఎవ్వరు దాటరాదు. ఆయా ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. ప్రతి తాసిల్దారు ఆయా మండలాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24/7 ప్రకారం సిబ్బందిని విధుల్లో ఉంచాలి. కంట్రోల్ రూమ్ నెంబర్లను విస్తృతంగా ప్రచారం చేయాలి. అవసరమైనప్పుడు వినియోగించడానికి 5వేల ఇసుక బస్తాలను కూడా అధికారులు సిద్ధంగా ఉంచుకున్నారు. జిల్లాలో ముఖ్యంగా రాజంపేట డివిజన్ ఎక్కువ ప్రభావితం అయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే మదనపల్లి లో నాలుగు కాలనీలు కూడా ప్రభావితం అయ్యే అవకాశాలు ఉన్నందున అక్కడ ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించాం. మన పక్క జిల్లాలలో కురిసి పైనుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని నిత్యం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. రెవిన్యూ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, వ్యవసాయం అనుబంధ శాఖలు, పంచాయితీ, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, అగ్నిమాపకం, వైద్య శాఖలలో రాపిడ్ రెస్పాన్స్ టీములను సిద్ధంగా ఉంచుకోవడం జరిగింది. జిల్లాలోని చిన్న మధ్య తరహా ప్రాజెక్టులను కూడా నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. వాటి నిల్వ సామర్థ్యం, ప్రస్తుత నీటిమట్టం, ఇన్ఫో అవుట్ ఫ్లో లను అనుక్షణం పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని జిల్లా కేంద్రానికి అందజేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించడం జరిగిందన్నారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈనెల 16న జిల్లా నందలి అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించినట్టు తెలిపారు. వర్షాలు తగ్గే వరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇసుక రీచ్ లకు టెండర్లుజిల్లాలోని ఇసుక రీచులకు సంబంధించి 22 టెండర్లు నమోదు అయినట్లు పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. జిల్లాలో మొత్తం ఐదు ఇసుక రీచ్ లు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో వీరబల్లి, మట్లి రీచ్ లకు ప్రభుత్వం నుంచి ఇంకా అనుమతులు రావాల్సి ఉందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 2.55లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. పెనగలూరు కోమంత రాజపురం రిచ్ కు సంబంధించి... 6, టంగుటూరుకు 9, నారాయణ నెల్లూరు కు 7 టెండర్లు దాఖలు అయినట్లు పేర్కొన్నారు. దాఖలైన టెండర్లలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి సాంకేతిక మూల్యాంకనం చేసి త్వరలో పారదర్శకంగా తుది నిర్ణయం ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-పిన్నేరు వాగు,మాలేరు వాగు పిచ్చి మొక్కలను తొలగించిన
ఎంపీడీవో శివకుమార్,తాసిల్దారు రమాదేవి,
ఎస్సై కాంతి కుమార్




నెల్లూరు అక్టోబర్ 16(తరణం బ్యూరో )భారీ వర్షాల నేపధ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు..వాగులు,వంకలు ప్రవహించే ప్రాంతాల్లో వారు పర్యటిస్తూ.. సమీప ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా సైదాపురం మండలంలోని పిన్నేరు. మాలేరు. వాగులను ఎంపిడివో శివకుమార్, తహసిల్దార్ రమాదేవి పరిశీలించి జాగ్రత్తలు చేపట్టారు.భారీ వర్షాల నేపధ్యంలో వరద ముప్పు పొంచి ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.సైదాపురం మండలంలోని తురిమెర్ల గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న పిన్నేరు వాగు, ఊటుకూరుప్రాంతంలో ఉన్న మాలేరు వాగులను తహసిల్దార్ రమాదేవి, ఎంపిడివో శివకుమార్,ఎస్ఐ క్రాంతికుమార్, డిప్యూటీ తాసిల్దార్ అనురాధ తదితరులు పరిశీలించారు. వరద నీరు వస్తే ఇబ్బంది లేకుండా ఉండేలా జెసిబిసాయంతో వాగుల్లో ఉన్న పిచ్చి చెట్లును తొలగించారు. అక్కడినుండి పాలూరు గిరిజన కాలనీకివేరుకుని గిరిజనులను అప్రమత్తం చేశారు. భారీ వర్షాలు కురుస్తున్నాయని, సురక్షిత ప్రాంతాలకువెళ్ళాలని సూచించారు. అనంతరం ఎంపిడివో శివకుమార్ తదితరులు మాట్లాడుతూ.. భారీ వర్షాలదేపధ్యంలో అన్నీ గ్రామాల్లో అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండే విధంగాచర్యలు తీసుకున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను ఎప్పటికప్పుడు అమలు చేస్తూచర్యలు తీసుకుంటున్నామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజశేఖర్ రాజు, వీఆర్వోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక, బాలుడి పై దాడి చేసి బెదిరించిన నిందితుల పై కేసు నమోదు

-గూడూరు డివిజన్ లో రౌడీయిజం అరికడతాం.. -మీడియా సమావేశంలో వెల్లడించిన డి.ఎస్.పి రమణ కుమార్





నెల్లూరు అక్టోబర్ 17(తరణం బ్యూరో )మైనర్ బాలిక, బాలుడిపై దాడి చేసి బెదిరించిన నిందులపై కేసు నమోదు చేసినట్లు డీ.ఎస్సీ వివి రమణకుమార్ తెలిపారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.గూడూరు రెండో పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ లో డీ.ఎస్సీ వివి రమణకుమార్ సమావేశం నిర్వహించికేసు వివరాలు వెల్లడించారు. 17 ఏళ్ళ వయసు ఉన్న దేవేంద్ర అనే బాలుడు.. అక్క, బావలతోకలిసి గాంధీనగర్ లో నివసిస్తూ.. వారికి చెందిన మెస్ లో పనిచేస్తున్నాడు. అయితే గత ఆగస్టునెల 20వ తేదీన తిలక్ నగర్ సమీపంలో ఉన్న ఎస్. కె. ఆర్ కళాశాలలో చదువుతున్న అదేప్రాంతానికి చెందిన సన్నీతో బాలుడు దేవేంద్రకు చిన్నపాటి గొడవ జరిగింది. ఈ క్రమంలో భాగంగాదేవేంద్ర సన్నీపై చేయి చేసుకున్నాడు. దీన్ని మనసులో ఉంచుకుని సన్నీ అతని స్నేహితులుమరో ఎనిమిది మందితో కలిసి అదే నెల 22వ తేదీన గాంధీనగర్ స్మశాన వాటిక సమీపంలోదేవేంద్రపై దాడి చేసి గాయపరిచారు. ఈ విషయం ఎవరికైనా చెబితే పరిణామాలు వేరేగాఉంటాయని దాడికి పాల్పడినవారు బెదిరించినట్లు, దేవేంద్ర ఈనెల 15వ తేదీన రెండో పట్టణపోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారని. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు డి.ఎస్.పి రమణకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఒకటోవ పట్టణ సిఐ శేఖర్ బాబు, రెండవ పట్టణ సిఐ తదితరులు పాల్గొన్నారు.

# కదిరిమ్మ చెరువు పరిశీలన

- సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్



మదనపల్లి అక్టోబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం చీకిల బైలు గ్రామ పంచాయతీ లో గల కదిరిమ్మ చెరువు ను రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులతో కలసి మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ పరిశీలించడం జరిగింది. బుధవారం డివిజన్ పరిధిలో తుపాన్ తో ఏడ తెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మదనపల్లి పట్టణానికి ఎగువన వున్న కదిరిమ్మ చెరువు కట్ట పటిష్టత పైన, నీటి ప్రవాహం, వర్షాలు తీవ్రత పైన క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. అలాగే ఇరిగేషన్ అధికారులను అడిగి కదిరిమ్మ చెరువు విస్తీర్ణం, ఆయుకట్టు, నీటి నిల్వ సామర్థ్యం పై వివరాలు తెలుసు కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రెవెన్యూ, ఇరిగేషన్ మరియు సచివాలయం సిబ్బంది అప్రమత్తం గా వుండాలని, అవసరమైతే లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ పర్యటన లో మండల తహసీల్దార్ ఖాజాబీ, మరియు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణంతో సనాతన ధర్మం పెంపొందుతుంది

ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి..
నీలకంటారావుపేటలో ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన
ముఖ్య అతిథిగా హాజరైన గడికోట శ్రీకాంత్ రెడ్డి



అన్నమయ్య అక్టోబర్ 16 (తరణం బ్యూరో) ఆలయాల నిర్మాణంతో సనాతన ధర్మం పెంపొందుతుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రామాపురం మండలం నీలకంఠరావు పేటనందు మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజలలో భాగంగా బుధవారం శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమనికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుని భక్తిభావం పెంపొందించుకోవాలన్నారు.ఆంజనేయ స్వామి కృపతోవర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. జగన్ హయాంలో ఆలయాల నిర్మాణాలకు పెద్దపీట వేశారని, నియోజక వర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరుకు కృషి చేశామన్నారు.రూ 33 లక్షల సి జి ఎఫ్ నిధులు మంజూరుకు శ్రీకాంత్ రెడ్డి కృషి అభినందనీయం...నీలకంఠరావుపేట నందు ఆంజనేయ స్వామి ఆలయ పునః నిర్మాణానికి రూ 33 లక్షల సి జి ఎఫ్ నిధులు మంజూరుకు మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆ నిధులతోనే ఆలయ పునః నిర్మాణం పూర్తిచేసుకుని మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్టాపన పూజలు జరుగుచుండడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషిని గ్రామస్థులు అభినందిస్తూ దుస్సాలువలుతో సత్కరించారు

# అబ్దుల్ కలామ్ దేశానికే ఆదర్శప్రాయుడు

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకి ఘన నివాళి.. ఎమ్మెల్యే గూడెం మహీపాల్ రెడ్డి

పఠాన్ చేరు, అక్టోబర్ 16 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం దివంగత రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికే ఆదర్శప్రాయు డని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. కలాం జయంతి సందర్భంగా పఠాన్ చేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆయన కాంస్య విగ్రహానికి ఆయన మంగళవారం పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అత్యంత నిరుపేద కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి, దేశానికి రాష్ట్రపతి అయ్యారని గుర్తు చేశారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, వంగరి అశోక్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్,



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, అజ్మత్, రుద్రారం శంకర్, రాజు, ఇమ్రాన్, కొండల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో సైబర్ సెక్యూరిటీ వారోత్సవాలు

పఠాన్ చేరు, అక్టోబర్ 16 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోకవర్గంలోనీ రుద్రారంలో గల గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 24 వరకు 'సైబర్ సెక్యూ రిటీ వారోత్సవం-2024'ను బెంగళూరులోని వేమన ఇన్-స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సహకారంతో నిర్వహించనున్నారు. బెంగళూరులోని సైబర్ సెక్యూరిటీ ఎస్టీసీ, ఐ ట్రిపుల్ ఈ కంప్యూటర్ సొసైటీల సౌజన్యంతో, వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబర్ సెక్యూరిటీ రంగంలో విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా నిర్దేశించు కున్నట్టు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ నిరంజన్ అప్పస్వామి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. అక్టోబర్ 21న ప్రారంభోత్స వేడుకతో ఆరంభమవుతుందని, ఆ తరువాత హైదరాబాద్ లోని హిటాచీ ఇండియాకు చెందిన విశాల్ కల్లా 'సైబర్ భద్రతా చర్యలు, డిజిటల్ యుగం కోసం పరిశ్రమ అంతర్దృష్టులు, పరిష్కారాలు' అనే అంశంపై స్ఫూర్తిదాయక కీలకోపన్యాసం చేస్తారని తెలిపారు. అదే సమయంలో, గురురాజ్ దేశ్- పాండే వేమన ఇన్-స్టిట్యూట్లో 'చిన్న బగ్-ల నుంచి ప్రధాన ఉల్లంఘనల వరకు: సైబర్ దాడి కథనాలు' అనే అంశంపై ప్రసంగించి, వాస్తవ ప్రపంచ సైబర్ సెక్యూరిటీ సవాళ్లపై లోతైన అవగాహనను కల్పిస్తారన్నారు. అదే రోజు మధ్యాహ్నం 'బిగ్ సైబర్ ఇన్ఫర్మేటిక్స్'పై ఫోరెన్సిక్ కార్యశాలను ప్రొఫెసర్ ఎస్.దిలీప్ నిర్వహిస్తారని డాక్టర్ నిరంజన్ తెలియజేశారు.అక్టోబర్ 22న, 'సెక్యూర్ ఐడియాథాన్' పేరిట పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు పురస్కారాలను అందజేస్తారని, దీనికి ఎటువంటి రుసుము లేదని, అయితే పేర్ల నమోదు తప్పనిసరని అన్నారు. ఇక ఈ వారోత్సవాలకే తలమానికం







లాంటి 'సెక్యూర్ హాక్' పేరిట 24 గంటల హ్యాకథాన్ అక్టోబర్ 23న ఉదయం 10 గంటలకు ప్రారంభమై, మరునాడు రాత్రి 12 గంటలకు ముగుస్తుందని తెలిపారు. విజేతలకు ఆకర్షణీయమైన నగదు పురస్కారాలుంటాయని, ఐ ట్రిపుల్ ఈ జట్లకు నామమాత్రపు (రూ.70) రుసుము, ఇతరులు వంద చెల్లించి తమ జట్ల పేర్లు నమోదుచేసుకోవాలని సూచించారు.సైబర్ భద్రత యొక్క సంక్లిష్టతలపై అవగాహన ఏర్పరచడానికి, తరువాతి తరం సైబర్ సెక్యూరిటీ నిపుణులను ప్రేరేపించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను విద్యార్థులకు సమకూర్చడం లక్ష్యంగా దీనిని నిర్వహిస్తున్నట్టు డాక్టర్ నిరంజన్ వివరించారు.లింక్-ను సందర్శించాలని, లేదా 8123033210ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యార్వి ఉత్సవంలో పాల్గొన్న..అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

శేరిలింంపల్లి, అక్టోబర్ 16 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిదిలో గల బాపూనగర్, ఈ హర్క మసీద్ దగ్గర, గుల్మోహన్ పార్క్ ఎదురుగా బాపూనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ ముభారక్ ఉత్సవాలలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..గ్యార్వి షరీఫ్ పండుగను ముస్లింలు, హిందువులుమత సామరస్యానికి ప్రతీకగా జరుపుకుంటారని అన్నారు. ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఐక్యమత్యంగా శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. భారతదేశంలో అన్ని కులాలకు అన్ని మతాలకు చోటు ఉందని అందరం కలిసి ఐకమత్యంగా అన్ని పండుగలను సంతోషాలతో వేడుక జరుపుకుందామని అన్నారు. ఈ భూమి మీద ఎవరు శాశ్వతం కాదని ఎవరి నమ్మకం వారిదని అందరి దేవుళ్ళను గౌరవించాలని తెలియజేశారు. గార్వి షరీఫ్ ఉత్సవం కార్యక్రమ నిర్వాహకులు షేక్ ఆసిఫ్, షేక్ మొయినుద్దీన్, ఎండి ముఖరం,



ఎండి ఇర్ఫామ్, సయ్యద్ ఖదీర్, మహమ్మద్ అస్లం, ఎండి హాద్, బాపు నగర్ కాలనీ పెద్దలు, యువకులు మహిళా సోదరులు, పెద్ద ఎత్తున పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సుర్జాపూర్ లో కొనసాగుతున్న శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు నేడు జాతర

ఖానాపూర్ అక్టోబర్ 16(తరణం బ్యూరో ) కొలిచే వారికి కొంగుబంగారం కలియుగ ఆరాధ్య దైవం పవిత్ర ఉత్తరవాహిని గౌతమి నది తీరాన స్వయంభుగా వెలిసిన ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి ఈనెల 13 నుంచి ప్రారంభమై 19 వరకు కొనసాగే కార్యక్రమాల్లో భాగంగా యజ్ఞాలు హెూమాలు స్వామివారి కల్యాణోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు కోటపల్లి అనిష్ ఆచార్య కోటపల్లి నితిషాచార్యులు తెలిపారు కార్యక్రమాల నిర్వహణ యజ్ఞచార్యులు వేద పండితులు డాక్టర్ చక్రపాణి నరసింహా మూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు బుధవారం నరసింహ యాగంతో పాటు గురువారం రథోత్సవం జాతర కార్యక్రమం జరుగుతున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు ప్రతి ఏటా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాతో పాటు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్ర ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి తమ మొక్కుబడులు తీర్చుకుంటారని ఆలయ కమిటీ అధ్యక్షులు రాథోడ్ రాము నాయక్ సుర్జపూర్ గ్రామ పెద్దలు యువజన సంఘాలు బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు విచ్చేసిన



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా సమీక్షిస్తున్నారు బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సంస్కృతిక మహా అన్నదానం తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది

# బిల్డింగ్ పై నుంచి కింద పడిన రాజస్థాన్ వాసి మృతి



శేరిలింగంపల్లి అక్టోబర్ 16 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి మద్యం మత్తులో రెండవ అంతస్తునుంచి పడి కిషోర్ (25) అనే రాజస్థానీ వాసి మృతి చెందిన సంఘటన చందానగర్ పీఎస్ పరిది లో చోటు చేసుకుంది. ఈ మేరకు చందానగర్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. కొంతకాలం క్రితం రాజస్థాన్ నుంచి పని నిమిత్తం చందానగర్ వచ్చిన కిషోర్ కొన్నాళ్లుగా నాగార్జున స్కూల్ ప్రక్కన నలుగురు బీహారీలతో కలిసి నివాసముంటున్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఫుల్ గా తాగి బిల్డింగ్ సెకండ్ ఫ్లోర్ నుంచి కిందపడి కిషోర్ చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.

# అబ్దుల్ కలామ్ దేశానికే ఆదర్శప్రాయుడు

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకి ఘన నివాళి.. ఎమ్మెల్యే గూడెం మహీపాల్ రెడ్డి



పఠాన్ చేరు, అక్టోబర్ 16 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం దివంగత రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికే ఆదర్శప్రాయు డని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. కలాం జయంతి సందర్భంగా పఠాన్ చేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆయన కాంస్య విగ్రహానికి ఆయన మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అత్యంత నిరుపేద కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి, దేశానికి రాష్ట్రపతి అయ్యారని గుర్తు చేశారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, వంగరి అశోక్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, అజ్మత్, రుద్రారం శంకర్, రాజు, ఇమ్రాన్, కొండల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై కేసు అమానుషం భయపడే సమస్య లేదు

## హామీలపై ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్

ఖానాపూర్ అక్టోబర్ 16(తరణం బ్యూరో ) ఉద్యమం నుండే తెలంగాణ రాష్ట్రం సాధించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు అమానుషమని కేసులకు భయపడే సమస్య లేదని ఖానాపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ అన్నారు బుధవారం ఆయన క్యాంప్ ఆఫీస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రజల దృష్టి మళ్లించేందుకు అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నాయకురాలు అత్రం సుగుణ కేటీఆర్ పై కేసు నమోదు చేయడం దీన్ని పోలీసులు అతి ఉత్సాహంతో ఎఫ్ఐఆర్ చేయడం దురదృష్టకరమన్నారు పరిపాలనలో ముఖ్యమంత్రికి మంత్రులకు సంకేత లేకుండా మాట్లాడుతున్నారని జాన్సన్ నాయక్ ఎద్దేవా చేశారు ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు ప్రజలకు ఇచ్చినహామీలు ప్రతిపక్షంలో ఉంటూ సంక్షేమ పథకాలు అందే వరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు గురుకుల పాఠశాలలకు కిరాయిలు చెల్లించని పక్షంలో తాళాలు వేస్తే,ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలలో స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ కేటాయించని



చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు గురుకుల భవన యజమానులపై కేసులు పెడతామని మంత్రి బెదిరించడం అమానుషమని విమర్శించారు ఏది ఏమైనా ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావిస్తూ పోరాటాల ద్వారానే సంక్షేమ పథకాలను వారికి అందిస్తామని అన్నారు విలేకరుల సమావేశంలో జాన్సన్ నాయక్ తో పాటు మండల పార్టీ అధ్యక్షులు రాజ గంగన్న మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వాల్సింగ్ కొక్కుల ప్రదీప్ తోట సుమిత్ మాజీ ఉపసర్పంచ్, కారింగుల సుమన్ శనిగారపు శ్రవణ్ సుద్దాల మైపాల్ సాబీర్ పాషా నియోజకవర్గంలోని పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## గోడ ప్రతుల ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అక్టోబర్ 16(తరణం బ్యూరో ) పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పత్తి కొనుగోళ్ల పై సంబంధిత శాఖల అధికారులు, రైతులు, ట్రేడర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నవంబర్ మొదటి వారంలో పత్తి కొనుగోళ్లను ప్రారంభించనున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో 1 లక్ష 47 వేల ఎకరాలలో పత్తి పంట సాగు చేయగా సుమారుగా 10 లక్షల క్వింటాల్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పత్తి కొనుగోల్ల ప్రారంభానికి ముందే జిన్నింగ్ మిల్లులలో అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఆదేశించారు. సిసిఐ ద్వారా పత్తి పంటకు కనీస మద్దతు ధర 7వెల 521/- రూపాయలు నిర్ణయించడం జరిగిందన్నారు.హారైతులు తాము పండించిన పత్తిని 8 శాతం తేమ మించకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతు పండించిన పత్తి పంటకు కచ్చితంగా ఆధార్ నెంబరు కలిగి ఉన్నట్లు రుజువు సమర్పించాలన్నారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణికమని, రైతులందరు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 7 అంతరాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి పత్తి మిల్లులలో ముందస్తు తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, అగ్నిహాప్రమాధాలు జరుగకుండా అగ్ని మాపక శాఖ తనిఖీలు చేయాలనీ సూచించారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్హాఇబ్బందులు తలెత్తకుండా జిన్నింగు మిల్లుల వద్దహాతగు



ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. అనంతరం మార్కెటింగ్ శాఖ కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులు, ట్రేడర్ లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వరి ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. వరి ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 272 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దొడ్డు, సన్నరకం ధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే 20 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, గన్ని బ్యాగులు, టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు.ఈనెల 25 వరకు కొనుగోలు కేంద్రాలన్నింటినీ ప్రారంభించాలని ఆదేశించారు. అంతకుముందు మార్కెటింగ్ శాఖ కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులు, ట్రేడర్ లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ ఏడి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, సి సి ఐ ప్రతినిధులు, రవాణా, పోలీస్ శాఖల అధికారులు, ట్రేడర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కడపపట్టణంలోని 15, 16 డివిజన్ లలోగల మద్యంషాపులను మరొకచోటుకు మార్చాలి

## -ఆర్ సి పి, సి కె దిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్.

కడప, చిన్న చౌక్, అక్టోబరు-16-(తరణం విలేఖరి)-మధ్యాంశాపులు జనవాసాలు, బడులు, గుడులకు 500 మీటర్ల దూరంలో ఉండాలన్న ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి ఊరిమధ్యలో ఏర్పాటు చేయడం ప్రభుత్వనిబంధనలకు వ్యతిరేకమని, ఊరివెలుపలకు మద్యం షాపులను తరలించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ చింతకొమ్మదిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్ కోరారు.బుధవారం రవితో కలిసి ఆర్ సి పి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇందిరానగర్ ప్రాంతంలోని సాయిబాబా నగర్, శివానందపురం ప్రాంతాలలో మద్యం దుకాణలు ఏర్పాటు చేయనున్నారని, గతంలో ఇదేప్రాంతంలో మద్యం దుకాణాలు ఉండేవని, వాటివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని, ఆయన తెలిపారు.మద్యం దుకాణానికి అత్యంత చేరువలో శివాలయం, ప్రాథమిక పాఠశాల, చర్చి, దుకాణం చుట్టూ పేదల నివాసాలు, కూతవేటు దూరంలో ఉర్దూ యూనివర్సిటీ, ప్రైవేటు విద్యాసంస్థ, పేరుగాంచిన కంటి ఆసుపత్రి తదితర సంస్థలు ఉన్నాయని వాటి మధ్యలో మద్యందుకాణాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ రెండు మద్యం దుకాణాలు రిమ్స్ కు వెళ్లే రోగుల అత్యవసర సేవలకు ఆటంకంగా మారాయని, రోజుకు వేలసంఖ్యలో రోగులు, వైద్య సిబ్బంది ఆదారివేంట వెళుతూ ఉంటారని, మద్యం దుకాణాలవల్ల వారికి ప్రమాదం పొంచిఉండే అవకాశం ఉందని ఆయన తెలిపారు.మద్యం దుకాణం వలన అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయిలారౌడీయిజం, రోడ్డు ప్రమాదాలు, మహిళల పైన తాగుబోతుల వీరంగం, లైంగిక వేధింపులు, దాడులు, బహిరంగ ప్రదేశాలలో గుంపులు గుంపులుగా మద్యం సేవించుట,



భయానక వాతావరణం కల్పించుట, జాతీయ రహదారికి ఆటంకాలు, ఇలాంటివి గతంలో చాలా జరిగాయని, భవిష్యత్తులో కూడా రెట్టింపు స్థాయిలో జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్, ఎస్ పి, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, కడప, కమలాపురం ఎమ్మెల్యేలు, కడప, సికె దిన్నె ఎమ్మార్వోలు, ఎక్సైజ్ అధికారికి ఆన్లైన్ ద్వారా వినతి పత్రాలు అందజేశామని, ఆయన వివరించారు.కనుక ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసం రెండు మద్యం దుకాణాలపైన సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టినిపెట్టి పునరాఆలోచనచేసి, మరొక చోటికి మార్చాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేస్తున్నదని తెలిపారు.

# ఇంటి టాక్స్ వంద శాతం వసూలు చేయాలి

## ప్రత్యేక అధికారి జీవరత్నం



ఖానాపూర్ అక్టోబర్ 16(తరణం బ్యూరో ) మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 100% ఇంటి పనులు వసూలు చేయాలని ఖానాపూర్ మండల ప్రత్యేక అధికారి జీవరత్నం అన్నారు ఈ మేరకు ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత ఎంపిఓ రత్నాకర్ రావు తో పాటు ఏపీవో పంచాయతీ సెక్రటరీలు కారోబార్లు ఐకెపి తదితర సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా జీవరత్నం మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం పంచాయతీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు

# వర్షాలలో పశు యజమానులు అప్రమత్తంగా ఉండాలి



రాజంపేట.అక్టోబర్. 16(తరణం ప్రతినిధి) ప్రస్తుత తుఫాను నేపథ్యంలో పశు యజమానులు అప్రమత్తంగా ఉండి తమ పశువులను సంరక్షించుకోవాలని పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ కే.ప్రతాప్ తెలియజేశారు.బుధవారం ఆయన మండల పరిధిలోని పులపుత్తూరు, హెచ్.చెర్లోపల్లి, మందపల్లి, పి.కారంపల్లి, ఊటుకూరు తదితర గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా పశు యజమానులతో ఆయన మాట్లాడుతూ పశువుల మేత తడిచిపోకుండా భద్రపరుచుకోవాలన్నారు. దాణా తడిస్తే బూజు పట్టి మేతకు పనికిరాకుండా పోతుందని తెలిపారు. వర్షంలో మేతకు తోలవద్దని, కూలిపోయే అవకాశం ఉన్న గోడల వద్ద, పాకలు, చెట్ల కింద పశువులను కట్టివేయొద్దన్నారు. పశువులు వర్షంలో తడిస్తే శరీర ఉష్ణోగ్రతలు తగ్గిపోయి జబ్బు చేసి చనిపోయే ప్రమాదముందని, ముఖ్యంగా దూడలు, గొర్రెలను తడవకుండా చూసుకోవాలని సూచించారు. పశువులు ఏవైనా మరణిస్తే పశు వైద్య సిబ్బందికి తెలియజేస్తే పై అధికారులకు వివరాలు పంపించడం జరుగుతుందన్నారు. గేదెలు, ఆవులకు పచ్చికబొమ్మ, జజ్జరాపు రాకుండా, గొర్రెలకు నేల మరక రాకుండా టీకాలు వేయడం జరుగుతుందని., పశు యజమానులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ చెర్లోపల్లి పశువైద్యాధికారి ఎన్.శరత్ కుమార్ రెడ్డి, అత్తిరాల పశువైద్యాధికారి కే.భాగ్యవతి, జేవివో ఎం.వరదయ్య, ఎల్ ఎస్ ఏ మహేష్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భూమా రెడ్డిని ఎస్టీ సెల్ చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్



నిర్మల్ అక్టోబర్ 16(తరణం బ్యూరో)నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీనూతన చైర్మన్ సోము భూరెడ్డి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార%శీ%సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగారెడ్డిలు ఘనంగా సన్మానించారు రైతాంగానికి గిట్టుబాటు ధర తో పాటు అన్ని సౌకర్యాలను కల్పించాలని ఈ సందర్భంగా బుఖ్య గోవిందు కోరారు

# పల్లె పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే



పెండ్లి మరి- అక్టోబర్ 16, తరణం విలేఖరి, పెండ్లి మరి మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీలోని భైరవగొట్ట విజయ దుర్గా దేవి కాలనీ నందు అలాగే చెర్లోపల్లి వెయ్యినూతులకోన లక్ష్మీనరసింహస్వామి సన్నిధానం నందు మొత్తం అంచనావ్యయం 17 లక్షల రూపాయలతో బుధవారం సాయంత్రం కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి సిసి రోడ్లు ప్రారంభించడం జరిగింది. నా మీద నమ్మకంతో నన్ను కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించినందుకు ప్రజలకు అందరికీ మరోసారి ధన్యవాదములు చెప్పడం జరిగింది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకుగాను ప్రతి గ్రామ పంచాయతీలోని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని రోడ్లు ,మరుగుదొడ్లు, వీధిలైట్లు ,మంచినీటి సమస్యలు ,ఏదైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పెండ్లి మరి రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది తెలుగుదేశం నాయకులు బిజెపి నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలుపాల్గొనడం జరిగింది.

# గడి పెద్దాపూర్ లో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట చేసిన విశ్వకర్మలు



అల్లాదుర్గం (తరణం విలేఖరి )అక్టోబర్ 16. ఏమైనా అల్లాదుర్గం అల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ గ్రామ శివారులోని శ్రీ పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. సోమ, మంగళ ,బుధవారం ఈ మూడు రోజులలో విశ్వకర్మ ,విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఈ శ్రీ పోలేరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఎంతో అంగరంగ వైభవంగా వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల మధ్య జరిగింది. అమ్మవారి విగ్ర ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు హోమం కార్యక్రమాలు, కుంకుమ అర్చన, పూజలు, విశేష హోమాలు, గణపతి పూజ, పుణ్యాంగ వాచనం, వాస్తు పూజ, యంత్ర ప్రతిష్ట తదితర కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం రోజు పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఎంతో వైభవంగా సాగింది, ఈ విగ్ర ప్రతిష్ట కార్యక్రమానికి విశ్వకర్మలు , విశ్వబ్రాహ్మణులు, గడి పెద్దాపూర్ గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావంతో 40 మిల్లీమీటర్ల వర్షపాతం



అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం అక్టోబర్ 16 ( తరణం ప్రతినిధి ) గత రెండు రోజులుగా తుఫాను ప్రభావంతో వర్షపాతం బుధవారం సాయంకాలం 5 గంటలకు సమయానికి 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. సుండుపల్లి మండల వ్యాప్తంగా తుపాన్ ప్రభావం వల్ల మండల రెవెన్యూ అధికారులు చెరువుల దగ్గర ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకూడదని కలెక్టర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఎటువంటి ఇబ్బంది తలెత్తుకుండా సహాయ చర్యలు చేపడానికి కృషి చేస్తున్నారు. అలాగే జిల్లా కేంద్రాలలో నియోజకవర్గ కేంద్రాలలో మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని ఎటువంటి ఇబ్బంది జరిగిన వెంటనే కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి ప్రజలు తెలియజేయాలని రెవెన్యూ అధికారులు తెలిపారు. కుంటల దగ్గరికి చెరువుల దగ్గరికి బావుల దగ్గరికి పిల్లల్ని వెళ్లకుండా చూడాలని పోలీసు వారు ప్రజలకు సూచించారు.

# విజయవాడ లో జరిగే బహిరంగ సభ ను విజయవంతం చేయండి

## -సి పి ఐ. ( ఎం ఎల్) లిబరేషన్ పొలిట్ బ్యూరో సభ్యులు శంకర్-రాష్ట్ర కార్యదర్శి బి బంగారావ్

రాయచోటి అక్టోబర్ 16(తరణం విలేకరి) కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను పక్కదారి పట్టించి తిరుపతి లడ్డు పై రాజకీయం చేస్తుందని సి పి ఐ. ( ఎం ఎల్) లిబరేషన్ పొలిట్ బ్యూరో సభ్యులు శంకర్ రాష్ట్ర కార్యదర్శి బి బంగారావ్ లు అన్నారు.మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా డిసెంబర్ 4. విజయవాడ లో జరిగే బహిరంగ సభ ను. విజయవంతం చేయాలని వారు కోరారు. ఆ బహిరంగ సభకు సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దిపాంకర్ భట్టాచార్య వస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లా పార్టీ ని విస్తరింప చేయాలని వారు అన్నారు బుధవారం సి పి ఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ జిల్లా జనరల్ బాడీ సమావేశం మావులూరి విశ్వనాథ్ అధ్యక్షత న జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో పార్టీ ని విస్తరించాలంటే కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జిల్లా లో నెలకొన్న సమస్య ల పైన నిరంతరం రాజీలేని పోరాటాలు చేయాలని వారు పిలుపీనిచ్చారు . మారుమూల గ్రామాల్లో పార్టీ ని క్షేత్ర స్థాయిలో పటిష్టం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఉదయ్ కిరణ్ సత్తార్. అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ సిగి చెన్నయ్య. లవకుమార్ కార్యకర్తలు రమణ రఘునాథ్ సుజాత నీలావతి అంజినేయులు. పెద్దన్న తది తర్లు పాల్గొన్నారు

# డి ఎస్ సి కొత్త టీచర్లకు పోస్టింగులు ,నియామక పత్రాలు అందజేసిన ఎంఈఓ



అల్లాదుర్గం (తరణం విలేఖరి )అక్టోబర్ 16.అల్లాదుర్గం మండలంలో ఎంపికైన 21 మంది కొత్త టీచర్లకు బుధవారం మండల కేంద్రమైన మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ నియామక పత్రాలు ఇచ్చి పోస్టింగ్లు కేటాయించారు. 2024 డిఎస్ సి ద్వారా నియామకం కాబడి అల్లాదుర్గం మండలానికి కేటాయించబడిన ఉపాధ్యాయులకు ఎంఈఓ ధనుంజయ జైనింగ్ ఆర్డర్ ను అందజేశారు. ఇప్పటివరకు అల్లారం మండలానికి ఎస్ జి టి 19 ఎల్ పి2 ఉపాధ్యాయులు నూతనంగా కేటాయించబడ్డారని ఎం ఈ ఓ. తెలిపారు. అలాగే అల్లాదుర్గం మండలం నుండి నేడు ఇతర మండలాలకు 8 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లినట్లుగా ఆయన తెలిపారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -ఎస్ ఐ ముత్యాల శ్రీనివాసులు

రాయచోటి అక్టోబర్ 16( తరణం ప్రతినిధి)టి.సుండుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అల్పపీడనం ప్రభావం తో అధిక వర్షాలు కురుస్తున్నాయని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ ముత్యాల శ్రీనివాసులు అన్నారు. అ త్ య వ స ర పరిస్థితుల్లో సహాయం కోరకు రాయచోటి రూరల్ సిఐ ఫోన్ నెంబర్. 9121100563, టి.సుండుపల్లి ఎస్ ఐ ఫోన్ నెంబర్. 9121100567 నెంబర్లుకు సమాచారం ఇచ్చి సహాయం పొందండి అని అన్నారు.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో అక్టోబర్ 15 నుండి 18 వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఈ భారీ వర్షాలకు వరదలు వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ముందు జాగ్రత్తల తీసుకోవాలని సూచించారు. పాత భవనాలలో ఉండేవాళ్లు వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ,కృంగే స్వభావం ఉన్న నేల, ప్రదేశంలో నివాసములలో ఉన్నవారు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలలో నివసించేవారు అక్కడి నుంచి వెళ్లాలని సూచించారు . వరద నీళ్లలోకి వెళ్లొద్దు అని ముఖ్యంగా ప్రవహించే నీళ్లకు పిల్లలను దూరంగా ఉంచాలి అని అన్నారు.వరద నీటిలో నడవడం , డ్రైవ్ చేయటం ప్రమాదం అని, రెండు అడుగుల లోతున్న వరద నీరు ప్రవహించు మార్గములలో వాహనాలలో ప్రయాణము చేయరాదు అని అన్నారు.నీటి ప్రవాహానికి కార్లు కూడా కొట్టుకుపోతాయి అని అన్నారు.మీరు తడిసిన చేతులతో లేదా నీళ్లలో నిలబడి ఉంటే విద్యుత్ పరికరాలను తాకవద్దు అని తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు అని అన్నారు.మురుగు కాలువలు, కల్వర్టులు మొదలైన వాటికి దగ్గరగా వెళ్లవద్దు అని అన్నారు.విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు అని గాలి, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు అని అన్నారు.కరెంటు ట్రాన్స్ఫార్మర్, కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు అని విద్యుత్ లైన్ కు ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెల్లాలి అని అన్నారు.

# పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలకు నూతన శోభ

లక్కిరెడ్డిపల్లి, అక్టోబర్ 16 తరణం విలేఖరిప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజి కాలవలు ఏర్పాటుటీడీపీ యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మిప్రసాద్..లక్కిరెడ్డిపల్లినియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు శ్రీ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నపాడు, చింతకుంటపల్లి, అనంతపురం ఈడిగపల్లి లో సిసి రోడ్ల నిర్మాణానికి లక్ష్మి ప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభసంతరించుకోనుందన్నారు.ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల నాయకుడు యనమల మదనమోహన్, రాజంపేట డాక్టర్ సెల్ కార్యదర్శి డాక్టర్ షఫినాయక్,వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# వైన్ షాపును ప్రారంభించిన పుట్టా ప్రభాకర్ యాదవ్



బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 16(తరణం విలేఖరి) : మల్లెపల్లెలో ఏర్పాటు చేసిన నూతన వైన్ షాపును బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పుట్టా ప్రభాకర్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలమల నారాయణ, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది

### ఎల్లారెడ్డి పల్లి లో నిర్వహించిన వ్యవసాయా అధికారి ఎం సరస్వతి..



కమలాపురం, అక్టోబర్ 15(తరణం విలేకరి)పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు మినుము, వేరుశెనగ మరియు వరి పంటలలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగింది. అధిక వర్షాలకు రైతులు వివిధ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పొలాలలో అధికంగా ఉన్న మురుగు నీటిని తీసివేయాలి. కోత దశలో ఉన్న వరి పొలాలలో పడిపోయిన కుదుళ్లను నిలబెట్టి గుంపులుగా కట్టి, గింజలు మొలకెత్తకుండా మరియు రంగు మారకుండా 50 గ్రాముల ఉప్పును లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అధిక తేమ వలన తెగుళ్ళ మరియు పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున, వరిలో పాము పొడ తెగులు నివారణకు హెక్సా కేనజోల్ రెండు మిల్లీలు లేదా ప్రొపకెనజోల్ 1 మిల్లీలీటర్లులీటరు నీటికి పిచికారి చేయాలి. మరియు అగ్గి తెగులు తట్టుకోలేని రకాలు బీపీటీ 5204, 384 రకాలు సాగు చేసే రైతులు వర్షాలు ఆగిన తర్వాత ట్రై సైక్లోజల్ 0.6 గ్రాములు లేదా ఐసో ప్రో తయోలిన్ 1.5 మిల్లీ లీటర్లులీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. మినుము పెసర సాగు చేసే రైతులు, పొలాలలో నిల్వ ఉన్న నీటిని బయటకు తీసివేయాలి, వేరు కుళ్ళు తెగులు మరియు ఆకు మచ్చ తెగులు నివారించడానికి హెక్సకేనజోల్ 2 మిల్లీలీటర్లులేదా ప్రొపి కెనజోల్ 1 మిల్లి లీటరు మరియు 19:19:19 ఏ10 గ్రాములు నీటికి కలిపి పిచికారి చేయాలి. మరియు ఇనుము దాతు నివారణకు మరియు పంట కోలుకోవడానికి ఫెర్రస్ సల్ఫేట్ ఏ5 గ్రాములు సిట్రిక్ యాసిడ్ఏ0.5 గ్రాములు మరియు యూరియా 20 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

# దుర్గమ్మ కరుణా,కటాక్షంతోనే ఈ స్థాయికి వచ్చాను

### ఘనంగా అమ్మవారు ఊరేగింపు మహోత్సవం ..దక్షిణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



(విశాఖపట్నం.అక్టోబర్16,తరణం ప్రతినిధి)తల్లిదండ్రుల దీవెనలతో ఉన్నత ఉద్యోగం సాధించినప్పటికీ ఈ స్థాయికి ఎదగడానికి శ్రీ కనకదుర్గమ్మ కటాక్షమేనని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 104 లోగల వైజాగ్ డిఫెన్స్ అకాడమీ,రామబాణం కళాశాల ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ముగింపు, ఊరేగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు.9 రోజుల ప్రత్యేక పూజలతో పాటు, నిత్య హోమం వైభవంగా జరిగింది.వాసుపల్లి గణేష్ కుమార్,ఉషా రాణి దంపతులు,కుమారుడు సూర్య,సౌందర్య రాశి, దంపతులు,అలాగే వాసుపల్లి మాతృమూర్తి అమ్మాజీ చిన్న కుమారుడు సాకేత్,కళాశాల సిబ్బంది అందరూ బుధవారం ఉదయం జరిగిన హోమంలో పాల్గొన్నారు.శ్రీ కనకదుర్గమ్మ ను ఆరాదిస్తూ ధూప దీప నైవేద్యాలతో పాటు అనేక రకాల పళ్ళు,ఫలహారాలు, వివిధ రకాల స్వీట్లు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.అనంతరం పూజలో పాల్గొన్న వారందరికీ అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఐదు ప్రాంతాలలో ఐదు కళాశాలాలు, 5వేల మంది సిబ్బంది,వేలాది మంది విద్యార్థులు,11,500 తమ కళాశాల నుండి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు డిఫెన్స్, నేవి, ఆర్మీ, తదితర సంస్థల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించి, వైజాగ్ డిఫెన్స్ అకాడమీ రామబాణం లాంటి విజయవంతమైన కళాశాలలో నడుస్తున్నాయంటే ఆ దుర్గమ్మ ఆశీస్సులతోనే అన్నారు.30 ఏళ్లుగా దసరా ఉత్సవాలు చేస్తూ అమ్మవారిని క్రమం తప్పకుండా ఆరాధిస్తున్నామన్నారు.తనని రెండుసార్లు ఎమ్మెల్యేగా దీవించిన దక్షిణ ప్రజలు ఏప్పుడూ సుఖ సంతోషాలతో అమ్మవారి కరుణ కటాక్షం ఉండాలన్నారు. ఇప్పటికీ తనని ఎమ్మెల్యే గా అనుకుని, వివిధ సమస్యలు సాయం కోసం వస్తున్నారన్నారు. ఎక్కడికి వెళ్లినా ఎమ్మెల్యే గానే చూస్తున్న తన దక్షణ ప్రజలకు, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సీఎంగా కోరుకుంటున్న జగనన్న 2025 జమిలి ఎలక్షన్లో అత్యధిక సీట్లతో ముఖ్యమంత్రి కాబోతున్నారని అమ్మవారి పాదాలు ముద్దాడి చెబుతున్నానని స్పష్టం చేశారు. వంద రోజులు గడిచిన ప్రజలకు ఏమి చేయలేని కూటమి ప్రభుత్వం రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఎన్నో పథకాలు నేరుగా వారి అకౌంట్ల లోకి చెరవేసి ఆదుకున్న జగనన్న పై దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికీ ప్రజలు జగనన్న ఉంటే వారి పిల్లలకు అమ్మ ఒడి, అక్క చెల్లెమ్మలకు ఆసరా, ఆటో కార్మికులకు అండగా 10,000 వివిధ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుకునే వాళ్లమని వారే చెబుతున్నారన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటే బుడమేరు వరద బాధితులకు మూడవ రోజే ఒక్కొక్క ఇంటికి లక్ష రూపాయలు అందేవని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఏదేమైనా కనకదుర్గమ్మ ఆశీస్సులతో మళ్లీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, వార్డ్ ప్రెసిడెంట్లు కనక రెడ్డి, పీతల వాసు,లండ రమణ, దశమంతుల మాణిక్యాలరావు,ముజీబ్ ఖాన్, సకల భక్తుల ప్రసాద్ అమ్మాజీ,వద్దది దిలీప్, కోన శంకర్,భాను,గనగళ్ల రామరాజు, చింతూకాయల వాసు, కళాశాల సిబ్బంది, దక్షిణ వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికిలాభసాటిగాపొలంపిలుస్తోంది

### వ్యవసాయ శాఖ అధికారి ని ఎం జయరాణీ



లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 16 తరణం విలేఖరి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకుపొలంపిలుస్తోంది సమావేశం జరిగినది. ఇందులో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలైన ఉద్యాన,ప్రకృతి వ్యవసాయం శాఖల అధికారురులు, పాల్గొని,రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికసమాచార పరిజ్ఞానాన్ని అందుబాటులో వుండే అంశాలు తెలియపరుస్తూ , తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికర ఆదాయం దిశగా ఉండాలని ప్రోత్సాహించడం జరిగింది.. వివిధ పంటల సస్యరక్షణ చర్యలు గురించి లక్కీరెడ్డిపల్లి ఏడిఏ జయరాణి రైతులకు తెలియ చేశారు.ట్రాక్టర్లు, స్ప్రేయర్స్, తర్పాలిన్ సీట్స్, జింక్, పైప్స్ కావాలని రైతులు అడిగారు. ప్రకృతి వ్యవసాయం లో, కషాయాల ప్రాముఖ్యత తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో సహాయ సంచాలకులు (వ్యవసాయ శాఖ ). జయరాణి,మండల వ్యవసాయ అధికారి .రమేష్ బాబు ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, కేరోలిన్,అనూష గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్, సాయి, నాగరాజు తదితర అధికారులు, రైతులు పాల్గొన్నారు

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి,



- కడప అక్టోబర్ 16 - (తరణం విలేఖరి),తుఫాను వలన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరంలో పడుతున్న వర్షాలు అలాగే జిల్లాకు వరదలు వచ్చే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ వారి సూచనల దృష్ట్యా నగరంలోని పలు ప్రాంతాలను వర్షంలోనే తడుస్తూ సందర్శించి, నీరు నిలవకుండా, డ్రైనేజీలు బ్లాక్ అవకుండా ఉండడానికి కావాల్సిన ఏర్పాట్లను చేయడంతో పాటు, ప్రమాదకర కరెంటు ట్రాన్స్ఫార్మర్లు ను గుర్తించి రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక ఉప కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరో 24 గంటల పాటూ అప్రమత్తంగా ఉండాలి

### -సముద్రంలో ఎవరూ వేటకు వెళ్లకండి
### మైపాడు సముద్రతీరాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆనంద్,ఎస్పీ కృష్ణ కాంత్





నెల్లూరు అక్టోబర్ 16(తరణం బ్యూరో )మరో 24 గంటల పాటూ అప్రమత్తంగా ఉండాలని, సముద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవ్వరూ వేటకు వెళ్లొద్దని జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ మత్స్యకారులకు సూచించారు. బుధవారం ఇందుకూరుపేట మండలం మైపాడు సముద్ర తీరంలో కలెక్టర్, ఎస్పీ పర్యటించి స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సముద్రంలో ఎవరూ వేటకు వెళ్లరాదని, మరో 24 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. జిల్లాలో జలదంకి, కావలిలో అత్యధికంగా వర్షపాతం నమోద్కైనట్లు కలెక్టర్ చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని భోజనం, తాగునీరు, మందులు మొదల్కైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 500 మందికి పైగా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరూ అధ్కైర్యపడొద్దని, జనజీవనానికి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ.. పెన్నానది పరివాహక ప్రాంతంలో కట్టలు బలహీనంగా ఉన్నచోట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రెవెన్యూ సిబ్బంది సహకారంతో పోలీసు అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిసున్నట్లు చెప్పారు. కాజ్‌వేల వద్ద పోలీసు పహారా ఉంచినట్లు చెప్పారు. ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటూ ఈ రెండురోజులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అనంతరం గంగపట్నంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. పునరావస కేంద్రంలోని ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరాతీశారు. భోజనం, మందులు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇళ్లు లేని వారికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. బకింగ్ హామ్ కాలువ మీద బ్రిడ్జి నిర్మించాలని కోరగా పరిశీలిస్తా మన్నారు .కలెక్టర్ వెంట నెల్లూరు ఆర్డీవో నాగ సంతోష్ అనూష ఉన్నారు పలువురు రెవెన్యు,పోలీస్ అధికారులు ఉన్నారు.

# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

## -జేసి అదితి సింగ్



కడప, అక్టోబర్ 16 (తరణం బ్యూరో) : తుఫాను కారణంగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారుతుఫాను కారణంగా జిల్లాలో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముందస్తుగా తీసుకున్న చర్యలు - తీసుకోవలసిన చర్యలపై జిల్లా స్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు బుధవారం టెలికాన్ఫరెన్సు ద్వారా జేసి సమీక్షించి తగు ఆదేశాలను జారీచేశారు. ముందుగా ఆయా శాఖల అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.. వర్షాల కారణంగా ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా ముందస్తు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని, టామ్ టామ్ లేదా మైకుల ద్వారా (పబ్లిక్ అడ్రస్సు సిస్టమ్ ) ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆర్డీవోలు, తహశీల్దార్లను ఆదేశించారు. అనుకోని అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ముందు జాగ్రత్తగా అనువైన సముదాయలను (షెల్టర్లు ) ను గుర్తించాలన్నారు. అన్ని శాఖల అధికారులు ముఖ్యంగా మున్సిపల్, వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , విపత్తు నిర్వహణ (అగ్నిమాపక) తదితర శాఖల అధికారులు, వారి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అలాగే అధికారులు అందరూ జిల్లా కేంద్రం / వారు పనిచేసే స్థానంలోనే అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలు ఆగిపోయే వరకు సెలవులు మంజూరు చేయమని అంటూ..ఇప్పటికే ఎవరైనా సెలవుల్లో ఉంటే ఆ సెలవులని రద్దు చేసుకుని విధులకు హాజరు కావాలన్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రంతో పాటు డివిజన్ కేంద్రాల్లో 24/7 పనిచేసే విధంగా కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామన్నారు. ఇదే విదంగా అన్ని మండల కేంద్రాల్లో 24/7 పనిచేసే విధంగా కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని, అందులో షిఫ్ట్ సిస్టం లో పని చేసే విధంగా సిబ్బందిని నియమించాలన్నారు. ప్రజల నుండి కంట్రోల్ రూమ్ కి కాల్స్ వచ్చిన వెంటనే తగు సహాయం అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడైన వాటర్ లాగింగ్ ఉంటే వెంటనే ఆ నీటిని క్లియర్ చేయాలన్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండాలన్నారు. చెరువులు, కాల్వలు, ప్రాజెక్టుల వద్ద సిబ్బందిని ఉంచి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియచేయాలన్నారు. కంట్రోల్ రూమ్ నెంబర్లుజిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లుజిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 - 246344 ఆర్డీవో కార్యాలయం, కడప : 89854 29256ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 9618804882ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : ం917013323862ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 85200 82425బీ 95422 99885

# జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరి వేణుగోపాల్



రాజంపేట.అక్టోబర్ 16(తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రిగా రోడ్డు అండ్ భవనాలు మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్, బుధవారం విజయవాడ సచివాలయంలో మంత్రి చాంబర్లో కలిశారు ఈ సందర్భంగా ఆయన వేణుగోపాల్ మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను మంత్రి కి వివరించానన్నారు.

# నీట మునిగిన వరి పైరు, రైతు కంట కన్నీరు



రాజంపేట.అక్టోబర్. 16(తరణం ప్రతినిధి) బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత రెండు రోజుల నుంచి నిరవధికంగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అనేక ప్రాంతాలలో వరి పైరు నీట మునిగి రైతు కంట కన్నీరు మిగిల్చింది. మండల పరిధిలోని గుండ్లూరు, పాటూరు తదితర గ్రామాలలో వరి పైరు నీట మునిగి తేలియాడుతోంది. సుమారు 100 ఎకరాలకు పైగా వరి నీట మునిగి నీటిలోనే మొలకలు రావడంతో రైతులు కన్నీరు కార్చుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి జరిగిన పంట నష్టాన్ని పరిశీలించి నివేదికలు ప్రభుత్వానికి పంపించాలా చూడాలని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఎన్ డి డి సి నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలి

## రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి అర్జె వెంకటేష్



మదనపల్లి అక్టోబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నేషనల్ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద పాల డైరీ ల అభివృద్ధి కోసం గత ప్రభుత్వం తీసుకొన్న నిధులు దుర్వినియోగం చేసారని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్జె వెంకటేష్ ఆరోపించారు. బుధవారం ఆయన తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పాల డైరీ లు ఆధునికరణ కోసం రెండు వేల కోట్లు ఋణం తీసుకోని గత ప్రభుత్వం అ నిధులను దుర్వినియోగం చేసిందని నిప్పులు చెరిగారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే డైరీ వ్యవస్థ ను నిర్వీర్యం చేయడం తో పాటు అమూల్ డైరీ కి అప్పగించి పాడి రైతులకు అన్యాయం చేశారన్నారు. కేవలం హేరిటేజ్ ను నాశనం చేయాలనే ఉద్దేశ పూర్వకంగా నే డైరీ వ్యవస్థ ను గత ప్రభుత్వం నాశనం చేయగా నేడు అమూల్ డైరీ కూడ ఎత్తిపోయే పరిస్థితి కి చేరుకొందన్నారు. నేషనల్ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద మంజూరు చేసిన నిధులు పై సమగ్ర విచారణ జరిపించి పాల డైరీ వ్యవస్థను ఆధునికరించాలని డిమాండ్ చేశారు.

# తనుదొంగ అయితే పోరుగులను నమ్మరు

## టిడిపి మండల అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు



రాజంపేట.అక్టోబర్. 16(తరణం ప్రతినిధి)తను దొంగనైతే పోరుగులను నమ్మరని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గన్నె సుబ్బనసయ్య నాయుడుఅన్నారు. బుధవారం రాజంపేట పట్టణంలోని తన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడు గన్నె సుబ్బన్నరస్య నాయుడు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా లోని వైసిపి నాయకులు మంగళవారం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మద్యం పై పెట్టిన దృష్టి సూపర్ సిక్స్ పథకాలపై పెట్టలేదని మీడియా సాక్షిగా నోరు పారేసుకున్నారన్నారు .గత మీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో నవరత్నాల్లో భాగంగా1) సంపూర్ణ మద్యపానం చేసి ఓట్లు అడుగుతామన్న మీరు మద్యం రేట్లు పెంచి, నాణ్యతలేని మద్యం ఏరులై పారేల మీ ప్రభుత్వమే ముందు అమ్ముకొని మీ ఖజానా నింపుకున్నారని ధ్వజమెత్తారు. 2) వృద్ధాప్య పింఛన్లు 2000 నుంచి 3000 చేస్తామన్న మీరు అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల తర్వాత 250 రూపాయలు పెంచి సంవత్సరానికి ₹250 చొప్పున వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాలు కాలం పూర్తి చేశారని ఇది మీకు తెలీదా అని ప్రశ్నించారు. 3) ఇస్లామిక్ బ్యాంకు స్థాపించి మైనారిటీ సోదరులకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామన్న మీరు ఇస్లామిక్ బ్యాంక్ ఎక్కడ స్థాపించారో చెప్పగలరా అని అన్నారు. 4) బీసీ సోదరులకు బీసీ కార్పొరేషన్ కింద ఏ విధంగా వారికి ఎన్నికోట్ల రూపాయలు వారి సంక్షేమం కోసం తోడ్పాటు అందించారో చెప్పగలరా ప్రశ్నించారు. 5) రాజంపేట విషయానికొస్తే మీ వైఎస్ఆర్సిపి అధికార కాలంలో ప్రభుత్వ ఆస్తులు ఖాజేసిన మీరు దొంగలు అనడానికి వంద నుంచి 1000 ఎకరాలు కబ్జా చేసిన రాజంపేట శాసనసభ్యులు అమరనాథరెడ్డి, ఎంపీ మిదున్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి మీ కబ్జాలన్నీ కళ్ళకు గంతలు కట్టినట్టు కనిపిస్తున్నాయా మండిపడ్డాడు. 100 రోజులు పూర్తి చేసుకున్న మా తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అన్న క్యాంటిన్ లు , ఉచిత ఇసుక, దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇలాంటి పథకాల తో ముందుకు వెళుతున్న మా టీడీపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై విమర్శించడం మీ చేతగాని తనం తో పాటు ఓర్వలేని తనానికి నిదర్శనం అని ధ్వజమెత్తారు. వైకాపా నాయకులు ఇప్పటికైనా నిజాలు తెలుసుకొని మాట్లాడాలనివారిని హెచ్చరించారు. గత మీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయలేని చేతగాని మీరు విమర్శించే అర్హత మీకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.కె కరీం, సర్పంచ్ కామినేనిహరి, మాలగాసి మహేష్, కామినేని సతీష్, కేసి. సుబ్రహ్మణ్యం, మలిశెట్టి సుబ్బారాయుడు, కత్తి నరేష్, చుండు బాలజి, మంచాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారిని



రాజంపేట.అక్టోబర్. 16(తరణం ప్రతినిధి) గత మూడు రోజులుగా నిరంతరంగా కురుస్తున్న వాహనాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారిని రాజకుమారి బుధవారం పరిశీలించారు. మండల పరిధిలోని పోలి అప్పరాజుపేటలోని చవన బాబు, చవన శ్రీనివాసులు వరి పొలాలను పరిశీలించి అనంతరం ఆమె మాట్లాడుతూ పొలంలో ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించాలని, వర్షం ఆగిపోయే వరకు ఎవరూ పంట కోతలు చేపట్టవద్దని సూచించారు. నీటిలో మునిగిన వరి గింజలు మొలకలు రాకుండా ఉప్పు ద్రావణాన్ని స్ప్రే చేయడం ద్వారా మొలకలు రాకుండా జాగ్రత్తలు పడాలని సూచించారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## తహశీల్దార్ మురాద్వావలీ



సిద్ధవటం అక్టోబర్ 16(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) తుఫాను ప్రభావం వల్ల కడప జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని మండల తాసిల్దార్ మురాద్వావలీ తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ ఆదేశాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మూడు బృందాలుగఏర్పాటు చేశామని పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న పల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని మండల పరిధిలో ఏదైనా విపత్తు జరిగితే సిద్ధవటం జిల్లా ప్రతి హై స్కూల్లో వారికి ప్రత్యేక షెల్టర్ ఏర్పాటు చేశామని పల్లె ప్రాంతాల్లో మా సిబ్బందిని అప్రమత్తం చేశామని పెన్నా నది వరద నీటిమట్టంపై ఇరిగేషన్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు నివేదిక ఇస్తున్నారని వర్షాల కారణంగా విద్యుత్ స్తంభాలు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు

# కలిచేడులో చెరువు ఆయకట్ట పరిశీలిన

## ఎంపీడీవో శివకుమార్ తహసీల్దార్ రమాదేవి సర్పంచ్ సురేష్ బాబు



నెల్లూరు అక్టోబర్ 16(తరణం బ్యూరో )భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ క్రమంలో భాగంగా సైదాపురం మండలంలోని కలిచేడు గ్రామంలో పిడబ్ల్యూడి చెరువును తహసిల్దార్ రమాదేవి, రాపూరు సీఐ విజయకృష్ణ, ఎంపీడీవో శివకుమార్, ఎస్సై క్రాంతి కుమార్ పరిశీలించారు. ఆ చెరువుకు దగ్గరగా ఉన్న గిరిజన కాలనీలోని ఓ ఇంటి మిద్దె పై నుండి వారు క్షుణ్ణంగా పరిశీలించారు. భారీ వర్షాలు కురిస్తే చెరువు కట్ట బలహీనంగా ఉందా లేదా అని అధికారులు చర్చించుకున్నారు. స్థానికులు, రైతుల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ సురేష్ బాబు, టిడిపి నాయకులు రమణయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.